



శ్రీ రామ నామ సంకీర్తన లౌడ్ స్పీకర్‌లో గట్టిగా వినబడుతూంది. అది పెద్ద మేడ. పూర్వకాలం నాటిది. సింహద్వారం దాటగానే పెద్ద హాలు. అందులో జనం కిక్కిరిసి ఉన్నారు. కొందరు కూర్చునిఉంటే కొందరు కూర్చోవేందుకు చోటులేక నిలబడే ఉన్నారు ఆడాళ్ళందరూ ఓ పక్కగా చోటు చేసుకున్నారు.

హాలు మధ్యలో ఒకాయన గ్లాస్కోపంచె కట్టుకుని భుజంమీద కండువా కప్పుకుని ఉన్నాడు. నుదురుమీదా, ఛాతీమీదా, రెండు చేతులకీ విభూతిబొట్లు, ముఖానికి పొడుగాటి నామం. ఆయన ఎదురుగా ఉన్న మైక్‌లో గట్టిగా పాడుతూంటే మిగతా వాళ్ళంతా తాళంవేస్తూ భజన చేస్తున్నారు. ఉన్నకొద్దీ ఎక్కువ ఉద్రేకంతో ఆయన భజన చేస్తుంటే భక్తులు ముఖ్యంగా ఆడాళ్ళు, ముసలాళ్ళు రెట్టించిన ఉత్సాహంతో భజనలో పాల్గొంటున్నారు

హాలుకి వో మూలగా నాలుగ్గదుగుల మందిరం ఉంది. దాంట్లో విగ్రహాలూ వాటిమీద పువ్వులూ, కుంకుమ, పసుపూ పూజచేయబడి ఉన్నాయి. మందిరానికి ముందర ఒకాయన కూర్చుని ఉన్నారు. వయస్సు సుమారు ముప్పై ఉంటుంది. జుట్టూ గెడ్డం బాగా పెరిగిపోయాయి. ఆయన మాట్టుకు భజన చేయటం లేదు. మౌనంగా కూర్చుని ఏదో ఆలోచిస్తున్నారు

'అదిగో ... ఆ మూల జుట్టు గెడ్డం అదీ లేదూ...ఆయనే స్వామి. వెళ్ళి ఆయన కాళ్ళకి దణ్ణం పెట్టిరా' అంటూ చెప్తూంది వో తల్లి అయిదారేళ్ళ కుర్రాడితో.

'ఊ' అని తలూపి అందర్నీ దాటుకుంటూ...ఆయన దగ్గిరకెళ్ళి కాళ్ళకి దణ్ణంపెట్టాడు.

స్వామి తలెత్తి చూసారు ఎదురుకుండా ఉన్న పళ్ళెంలోంచి ఒక అరటిపండు పిల్లవాడిచేతిలో పెట్టారు. పిల్లాడు మళ్ళీ నమస్కారంచేసి తల్లిదగ్గిరికి వెళ్ళిపోయాడు.

'ఆ మైక్‌దగ్గర పాడుతున్నారే ..., ఆయనే చినస్వామి ... అంటే స్వామివారి శిష్యుడు' ఒక ముసలాయన అప్పుడేవచ్చిన ఇంకొకరితో చెప్తున్నాడు.

చీకటిపడింది అందరూ క్రమంగా వెళ్ళిపోతున్నారు ఎవరికి తోచింది వాళ్ళు స్వామి ముందున్న పళ్ళెంలోవేసి, స్వామి పాదాలకు నమస్కారంచేసి వెళ్ళిపోతున్నారు. కొందరు అరటిపళ్ళు...బత్తాయి పళ్ళు తెచ్చి పళ్ళెంలో పెడుతున్నారు. స్వామి అందరికీ ఓ పండు ప్రసాదంగా ఇస్తున్నారు

ఒక అరగంటలో ఇంచుమించు అందరూ వెళ్ళిపోయినట్టే.

'రాములూ...పైన స్వామివారికి పక్క అదీ సరిగా సిద్ధం చేసావా ...మంచినీళ్ళు

చెంబులేదూ...అదేనా వెండి చెంబు. పైన పెట్టు...ఆ... పాలగ్లాసు మీద మూత సరిగ్గా పెట్టేవా?' ఇంటి యజమాని నౌకర్లకి పురమాయిస్తున్నాడు.

'ఏ...చిత్తమండి... అన్నీ సరిగ్గానే పెట్టానండి...చినస్వామిగారి పక్కకూడా వేశానండి...ఇక వెళ్తా బాబూ' చేతులు కట్టుకుని నిలబడ్డాడు రాములు.

'ఆ...తెల్లవారకట్టే స్వామి వారి స్నానానికి అన్నీ ఏర్పాట్లుచేయాలి పెందలాళే...రా...ఆ...స్వామికి నమస్కారంచేసి ప్రసాదం తీసుకు వెళ్ళు.'

'ఏ'

మళ్ళీ పొద్దున్నే పూజలూ...హడావుడి.

జనం వచ్చేవాళ్ళు వస్తున్నారు.. పోయేవాళ్ళు వెళుతున్నారు.

బయట పుట్‌పాత్‌మీద అరటిపళ్ళు, కొబ్బరికాయల దుకాణం ఒకటి వెలిసింది. వాటితోపాటే పసుపూ, కుంకం కూడా అమ్ముతున్నారు. ఉన్నది ఒకటే కొట్టు మూలాన ధరఎక్కువచెప్పినా కొంటున్నారు.

గుమ్మానికి అటూ ఇటూ పదిమంది దాకా బిచ్చగాళ్ళు కూర్చున్నారు. కుంటాళ్ళు, గుడ్డాళ్ళు చిన్నపిల్లలు వచ్చేపోయేవార్ని 'అమ్మా' 'బాబయ్యా' అంటూ అడుక్కుంటున్నారు. ఎవరో తనకి వేయబోయి ప్రక్కనే ఉన్న గుడ్డమ్మికి వేశాడని వో బిచ్చగాడు ఆ గుడ్డదాన్ని పట్టుకుని నానా తిట్లు తిట్టి కొట్టి సంతపని చేస్తున్నాడు. వాళ్ళలోనే ఒక ముసలాడు తనకు తానే నాయకుడై అందర్నీ వరసలో కూర్చోపెడుతున్నాడు కొత్తవాళ్లెవరువచ్చి చేరకుండా జాగ్రత్త పడుతున్నాడు. అందరూ తీసుకోండనిచ్చిన డబ్బులు మధ్య మధ్యలో అందరికీ పంచుతున్నాడు.

పిల్లలు వెళ్ళిపోయేవార్ని ప్రసాదం కోసం బతిమాలుతున్నారు.

ఎదురుకుండా రావిచెట్టుకింద రెండు మూడు రిక్షాలు ఆగి ఉన్నాయి. దూరం వెళ్ళే వాళ్ళు రిక్షాలని బేరమాడుతున్నారు. కొందరు బేరం కుదరక కాబోలు ముందుకు సాగిపోతున్నారు

ముష్టాళ్ల నాయకుడు కిళ్లీకొట్టు వాడికి 'రూపాయికి పదిపైసలు కమిషన్' అంటూ తన దగ్గరున్న చిల్లరంతా లెక్కపెట్టిస్తున్నాడు! వాడు లెక్క పెట్టుకుంటూంటే సగం కాల్చి పారేసిన సిగరెట్టు ముక్క ఏరి తెచ్చుకొని కాల్చుకుంటున్నాడు.

లౌడ్‌స్పీకర్‌లో ఏవో మంత్రాలు గట్టిగా వినబడుతున్నా బయట గొడవగానే ఉంది. ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు.

ఎవరో నిన్నే కొన్న జోళ్ళు పోయాయనుకుంటూ వెతుకుతున్నారు.

లోపల హాల్లో మందిరం ముందు స్వామి కళ్ళు మూసుకుని కూర్చున్నారు. ప్రక్కనే ఉన్న శిష్యుడు మోకాళ్లమీద కూర్చుని ఆయనతో ఏదో నెమ్మదిగా చెప్తున్నాడు. స్వామి తలూపుతూ మధ్య మధ్యలో కళ్ళు తెరిచి మళ్ళీ మూసుకుంటున్నారు.

ఇంటాయన అటూ ఇటూ హడావుడిగా తిరుగుతూ...ఏవో పన్లు పురమాయిస్తున్నాడు. పాలేళ్లందరూ పనులమీద వెళ్తే కొడుకుని పిల్చి ఆరోజుకి కావలసిన కూరలూ, నెయ్యి, నూనె బజారుకెళ్లి పట్టుకురమ్మని ఇరవై రూపాయలిచ్చి పంపించాడు. తనుకూడా పళ్ళుపువ్వులు తేవడానికి చినస్వామితో ఏదో చెప్పి బయలుదేరాడు.

బ్రాహ్మణులు మంత్రాలు చదువుతూ చేస్తున్న పూజ అయిపోయింది.

అంతదాకా హోరుగా ఉన్న లౌడ్‌స్పీకరు ఒక్కసారి నిశ్శబ్దాన్ని ప్రసారం చేసింది.

బ్రాహ్మణులంతా లేచి నుంచున్నారు. కొందరు పంచెలు ముడివేసు కుంటూంటే కొందరు పిలకలు ముడేసుకుంటూ గట్టిగా మాట్లాడుకుంటున్నారు.

పళ్ళెం ముందెట్టుకుని శిష్యుడు అందిస్తూంటే స్వామి ఒక్కొక్కరూపాయి బ్రాహ్మణు లందరికీ ఇస్తున్నారు. బ్రాహ్మణుల్లో ఒకరు ప్రక్కనే నుంచుని మంత్రాలు చదివిన బ్రాహ్మణు లందరికీ దక్షిణ లిప్పిస్తున్నాడు. పై వాళ్లవరైనాకూడా తీసుకుంటారవేమో.

వాళ్లకిచ్చిన రూపాయల్ని బొడ్లో దోపుకుని తమలపాకులు నములూ బయటికొచ్చారు. ఒకళ్లిద్దరు సిగరెట్లు కాల్చుకోడానికి కిళ్లీకొట్టువైపు వెళుతున్నారు.

'అబ్బే లాభం లేదురా... రూపాయిస్తే ఏం చాలుతుందీ పొద్దున్నించి గొంతు చించుకుంటే ఒక్కరూపాయా ... పొద్దున్నే ముప్ఫై పైసలు సాదర్‌పోయిందదా... పోనీ సిగరెట్లు పదిపైసలగ్గి పెట్టే... ఇంక మధ్యలో అలా 'టీ'కి వెళ్తానా పెధవ టీ వాడూనూ అరగిద్దడు లేదు పదిహేను పైసలుచ్చుకున్నాడు' సైకిల్‌మీద వెళ్ళే బ్రాహ్మణుడు వివరించాడు పక్క వాడితో.

'నిజమే...నేను చద్దన్నం తినొచ్చాను కాబట్టి ఆ సాదరు కర్చు తప్పింది కానీ మిగతాది మామూలేకదా...నాపక్కన కుర్ర పెధవ లేడూ వాడికి ఒక్కమంత్రం కూడా సరిగా వచ్చి చావదు...నలుగురితోపాటూ గొంతు కలిపేశాడంతే ... మనకి రూపాయిచ్చి వాడికీ రూపాయివ్వడం నాకేమీ బాగా లేదు చెప్పొద్దూ...'

బ్రాహ్మణులంతా వెళ్లిపోయారు.

భక్తులుకూడా అందరూ వెళ్లిపోయి నట్లే.

'స్వామి...మేడమీద భోజనం ఏర్పాటు చేశాము ... స్వీకరించండి... ఈ రోజు ఖర్చు బంగారు వర్తకులు గోపాలంగారిది. రేపటికి సినిమాహాలు ప్రొప్రయిటర్ మాధవయ్యగారు మాటిచ్చారు...అన్నట్లు స్వామీ బజారువీధిలో ఉన్న నేతి కొట్టు తను నిన్న మీ దర్శనానికి వచ్చారు. అప్పుడే మీరు మేడమీదకి వెళ్లిపోయారు. ఎల్లుండి ఆదివారంవచ్చి మీ దర్శనం చేసుకుంటానన్నారు ఇరవైరూపాయలూ... నాలుగుపీశెల నెయ్యి...ఇచ్చివెళ్లారు' ఇంటాయన చెప్తుంటె స్వామి వింటున్నారు.

చినస్వామి హారతి పళ్లెంలో డబ్బు లెక్కపెడుతున్నారు.

'ఏవండీ' గుమ్మం దగ్గర ఎవరో పిలిచారు.

'అ...మీరా...రండి రండి ... సరయిన సమయానికి వచ్చారు అదృష్టవంతులు'

'స్వామి వీరు సూర్యనారాయణగారనీ తాసిల్దారుగారు'

'స్వామివారు ప్రస్తుతం మౌన వ్రతంలో ఉన్నారు ఎవ్వరితోనూ మాట్లాడరు. ఈయన వారి శిష్యులు... చినస్వామి.'

'కూర్చోండి' చినస్వామి చెప్పారు.

'స్వామి చంద్రుడికో నూలుపోగు...మా చిన్న కానుకను స్వీకరించాలి' అంటూ

గ్లాసొక్కు పెంచెల దావు ఒక పెట్టా కండువా, అత్తరం అమృతపాణి అరటి వళ్ళు స్వామి చేతిలో పెట్టారు తాసిల్దారు గారు.

సాష్టాంగ ప్రమాణంచేసి కూర్చున్నారు.

'స్వామి మీరొచ్చి వారం రోజులయినా తమ దర్శనం చేసుకోడానికి వీలులేక పోయింది, క్షమించాలి, తమకు భోజనం వేళయినట్లుంది సాయంత్రం తమ దర్శనం చేసుకుంటాను.'

'ఫరవాలేదు చెప్పండి' చిన స్వామే జవాబు చెప్పారు.

'ఏవో ఆఫీసు గొడవల్లో రావలసిన ప్రమోషన్ ఇంకా రాలేదు...ఆ విషయం.'

'గొడవలంటే...లంచం...' చినస్వామి వివరించమన్నట్లుగా చూసారు.

తాసిల్దారుగారు కంగారుపడ్డారు.

'ఆ...ఆ...అబ్బె అటువంటిదేమీ లేదు స్వామి...ఎవరో కిట్టనివాళ్ళు, అసూయా వరులు లంచం పుచ్చుకున్నానని రిపోర్టిచ్చారు...ఆ గొడవల్లోనే రావాల్సిన ప్రమోష నింకా రాలేదు... ఈ విషయం తమతో మనవి చేసుకుందామని...ఆ...'

స్వామి కంతా అర్థమైందన్నట్లు చిరునవ్వు నవ్వారు.

తాసిల్దారిగారి కళ్ళలో కలవరం స్పష్టంగా కనబడింది.

'మీకు...తెలియనిది ఏమిటి స్వామి... మీదగ్గర దాచడమెందుకు ... ఏవో ...' చేతులు నలుపుకుంటూ తలొంచుకున్నారు.

# జ్ఞానోదయం

'ఆ...ఈ మధ్యనే గ్రహమేదో బాగా లేదంటె శాంతి చేయించి అన్నదానం చేసాను... ఇప్పట్లో ప్రమోషన్ వస్తుందంటారా? ఆలశ్యమవుతుందా ... పూజ లేమైనా చేయించాల్సినవుంటే చెప్పండి స్వామి...ఖర్చెంతయినా ఫరవాలేదు.'

స్వామి కళ్ళు మూసుకున్నారు.

ఓ నిముషం తరువాత శిష్యుడికేసి తిరిగి తలూపి ఆరువేళ్ళు చూపించారు.

'ప్రమోషన్ తప్పకుండా వస్తుందిట... ఆర్నెల్లు పడుతుందంటున్నారు స్వామి.' శిష్యుడు వివరించాడు.


'అలాగే స్వామి ... తమరిదయ... మరి నాకు శలవిప్పించండి స్వామి'

ప్రసాదం తీసుకుని వెళ్ళిపోయారు తాసిల్దారుగారు. స్వామి భోంచేసి పడుకున్నారు.

మధ్యాహ్నం మూడింటికే స్వామింకా లేవకముందే భక్తులువచ్చి భజన మొదలు పెట్టేరు.

కొంతసేపటికి స్వామి, శిష్యుడుకూడా వచ్చి కూర్చున్నారు. మధ్యాహ్నం వేళ తిరిగ్గా ఉంటుంది కాబట్టి ఆడాళ్ళే ఎక్కువగా వస్తారు. సాయంత్రం చీకటి పడ్డాక మగాళ్ళు చాలామంది వస్తారు...

ఒక్కొక్కరే వచ్చి స్వామి పాదాలకు నమస్కారంచేసి భజనలో పాల్గొంటున్నారు.




'స్వామికాళ్ళకి నమస్కారం చెయ్యి' ఒకావిడ అయిదారేళ్ళ కొడుకుతో చెబుతూంది.

'ఊహూ...నేను చెయ్యను'

'తప్పమ్మా త్రీ...స్వామి కోప్పడతారు'

'ఊఁ...హుఁ...ఆయనసలు సామేకాదు' తల అడ్డంగా వూపుతూ అన్నాడు బుంగ మూతి పెట్టి.

చినస్వామి ఎవరితోనో మాట్లాడుతూ తక్కున వెనక్కి తిరిగాడు.

తల్లి కంగారు పడిపోయింది.

'ఆయ్ తిక్కవెధవా కళ్ళుపోతాయి... అపరాధం మన్నించండి స్వామి పిల్లాడేదో తెలియకన్నాడు' చెంపలు వాయించుకుని పిల్లాడి బుగ్గలు నులమబోయింది తల్లి కళ్ళెర్రచేస్తూ...

వద్దని సౌంజ్ఞ చేసి కుర్రాణ్ణి తీసుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకున్నారు.

పళ్ళెంలోంచి ఒక ఆపిల్‌పండు తీసిచ్చి తినమన్నట్లుగా సౌంజ్ఞ చేసారు.

కుర్రాడు ఆపిల్‌పండు చేతిలో పడగనే తక్కునలేచి తల్లిదగ్గరికి పరుగెత్తాడు.

స్వామి ఏదో ఆలోచనల్లో మునిగి పోయారు.

సాయంత్రం దాకా భక్తులు వస్తూనే ఉన్నారు. కాసేపు కూర్చుని భజనచేసి వెళ్ళిపోతున్నారు.


ఎనిమిదయ్యే సరికల్లా జనం పూర్తిగా వెళ్ళిపోయారు. స్వామి అల్లాగే కూర్చుని ఉన్నారు. ఆయనముఖం ఎర్రగా కంది పోయింది. కళ్ళలో బాధ కొట్టొచ్చినట్లు కనబడుతూంది. ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నారు.

'స్వామి ఈరోజు అలా ఉన్నారే' శిష్యుడు పళ్ళెంలో ఉన్న డబ్బుని లెక్కపెట్టి ప్రసాదాలు ఇవ్వగా మిగిలిన పళ్ళు సర్దుతూ అడిగాడు

స్వామి మాట్లాళ్ళేదు. ఆయన ఇవేమి వినిపించుకునే స్థితిలో లేరు.

'అవునుస్వామి ... చాలా సేపట్నుంచి మీరు చాలాబాధ పడుతున్నట్లున్నారు... మా సేవలో ఏదైనా లోపం తెలియక చేస్తే క్షమించండి' ఇంటి యజమాని దీన మనసుడై ఎదురుగా నిలబడి అన్నాడు.

స్వామి మాట్లాళ్ళేదు...కళ్ళు తెరవ లేదు... కాని అదేమి కాదన్నట్లు తల




# మాంసాహార వృక్షాలు.

ఓమ్మి కోనేటిరావు

చాలా జంతువులు మొక్కలను తిని జీవిస్తాయని అందరికీ తెలుసు (అలా కాక పోతే అసలు మొత్తం జంతుజాతే నాశనమై పోతుంది.) కాని జంతువులను తినే మొక్కలను కూడా ప్రకృతి సృష్టించింది– మచ్చుకు అలాంటివికూడా కొన్ని ఉండాలనట్టుగాను. నిజానికి ప్రకృతి వింతల్లో ఇది ఒకటి.

మాంసకృత్తులు అన్ని జీవులకు అవసరము. సాధారణంగా మొక్కలు వీటిని భూమినుండి గ్రహిస్తాయి. కాని కొన్ని రకాల నేలలలో ఇది లభ్యంకాదు. ఆ సందర్భాలలో జంతువులనే భక్షించి వాటి నుండి మాంసకృత్తులను గ్రహించడం ఈ మొక్కలు అలవాటు చేసుకొన్నాయి. ముఖ్యంగా మూడు పద్ధతుల్లో జరిగేట్టుగా మొక్కల్లో ఈ నిర్మాణం కనబడుతుంది. అన్ని చెట్లకూ ఉండే ఆకులే ఈ చెట్లలో ఆకర్షణీయం గాను ప్రమాదకరమైన బోనులు గాను మారాయి.

'పిచ్చర్' మొక్కలు అనేవి కొన్ని ఉన్నాయి. వీటి ఆకులు పొడవుగా 'బాకా' ఆకారంలో ఉంటాయి. కొన్ని పచ్చగా, అంచులుఎర్రగా ఉంటాయి. ఈ అందం చూచి మోజుపడి పురుగులు దాని మీద వాలి పాపం లోపలికి పడి పోతాయి. గొట్టంలో 'వెంట్రుకలు' ఏటవాలుగా క్రింది దిక్కుకు వంగి ఉండడంవల్ల అవి బయటకు రాలేవు. క్రిందికి జారి జీర్ణమయి పోతాయి.

'సన్‌డ్యూ' చెట్లు చిన్న చిన్నవి. వీటి ఆకులు గోళాకారంలో ఉంటాయి. వాటి మీద వెంట్రుకలు చాలా ఉంటాయి. ప్రతి వెంట్రుక నుంచి జిగటుపదార్థం స్రవిస్తూ ఉంటుంది. దురదృష్ట వశాత్తూ (అదృష్ట వశాత్తూ!) ఒక పురుగు దానిమీదవాలినప్పుడు వెంట్రుకలకు చిక్కుకొని పోతుంది. అన్ని వెంట్రుకలు దాని మీదవంగి బంధించి వేస్తాయి. దాని మరణం తరువాత జీర్ణమయి, మొక్కచేత పీల్చుకోబడుతుంది.

"వీనస్ ఫ్లై ట్రాపు" అందమైన చెట్టు. ఆకులు మూడు అంగుళాల సైజులో ఉంటాయి. వాటి అంచులకు సన్నని వెంట్రుకలుంటాయి (తమలపాకు చీలినప్పుడు మనం పంచుతాం.) తియ్యని ద్రవాన్ని స్రవించడంచేత, ఈ అందమైన ఆకులచేత ఆకర్షించబడి పురుగులు దాని మీద వాలుతాయి. తాకిడికి వెంటనే మూసుకొని పురుగును ఖైదీని చేస్తాయి. తరవాత ఆ చెట్టుకు ఆహారమవుతాయి.

డార్విన్ వంటి మహనీయుడికే ఆరోజుల్లో వీటితత్వం తెలియ లేదు– 16 ఏళ్ళు కృషి చేసినా ఇప్పటికి వాటి రహస్యం తెలియ లేదు. అసలు ఆకు అకస్మాత్తుగా ఎలా మూసుకో గల్గుతుందో అంతు పట్టలేదు అది జీర్ణమయి ఎలా గ్రహించ [illegible] అంతకన్నా అవగాహన కాలేదు!

## జ్ఞానోదయం

అడ్డంగా ఊపారు. మళ్ళీ ఆలోచనల్లో పడి పోయారు.

రెండు నిముషాలు మౌనం.

స్వామి కళ్ళల్లోంచి నీళ్ళు టప టపా రాలాయి. వెంటనే ఏదో స్ఫురించి నట్లుగా లేచి మేడమీదకి వెళ్ళిపోయారు.

శిష్యుడు కంగారుగా ఆయన వెనకాలే వెళ్ళాడు. ఇదేమి అర్థంకాక యజమాని భయం భయంగా చూస్తూ నిలబడ్డాడు.

స్వామి మాట్లాడకుండా తన గదిలో కెళ్ళి తలుపేసుకున్నారు.

'ఎందుకో మనసు బాగా లేదులాగుంది' శిష్యుడు మనసులోనే అనుకుని తనగది కెళ్ళి వెళ్ళిపోయాడు.

ఏదో కల...

కలలో ఒక ఆజానుబాహుడైన తేజ స్వరూపుడు తనని గట్టిగా కౌగలించు కున్నాడు. బ్రహ్మాండమైన చల్లటి వెలుగులోకి తనని చేయిపట్టుకుని తీసు కెళ్ళాడు.

ఉదయం లేచి స్వామింకా లేవలేదే మిటానుకుంటూ స్వామి గదికేసి దారి తీసాడు శిష్యుడు.

స్వామిగది తలుపు దగ్గరగా వేసిఉంది.

పిలుస్తూ లోపలికెళ్ళాడు.

ఆశ్చర్యం...స్వామిలేరు.

ఎక్కడికి వెళ్ళారా అని ఆశ్చర్యపోతూ బల్లమీద కృష్ణవిగ్రహం పాదాల దగ్గరున్న కాయితం తీసాడు.

స్వామి దస్తూరియే.

ఆత్రంతో గబ గబా చదవసాగాడు.

ప్రియమైన సోదరులారా

సత్యమే దైవమంటారు.

అది గుర్తించలేకనే ఇన్నాళ్ళూ నేను మోసపోయి మిమ్మల్ని మోసగించాను

ఇప్పటికయినా ఆ దైవాన్ని చేరుకోడానికి...అలా కాకపోతే...ఆ దైవం పంపితే నరకానికే... సంతోషంగా వెళుతున్నాను...

చేసిన పాపాన్ని తెలుసుకుని ఇప్పటి కయినా తగిన శిక్ష అనుభవించడానికి తయారైనందుకు నన్ను నేనే ఆఖరిసారిగా అభినందించుకుంటున్నాను.

నన్ను ఇన్నాళ్ళు గొప్ప స్వామిలాగా భక్తుడిలాగా చూసి ఆదరించారు.

అందుకు మీకు నేనెంతో ఋణపడి ఉన్నాను. ఆ ఋణం తీర్చనిదికాదు. వచ్చే జన్మలోనయినా మీ ఋణం తీర్చే అదృష్టం, అవకాశం ఇమ్మని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

కాని...

ఆ ఋణం ఈ జన్మలోనే తీర్చే అవకాశమే నాకుంటే అది ఒక్క చిన్న సలహా రూపంలో...అదే 'ఎప్పుడూ...ఎవర్నీ...మోసగించవద్దు.' నాలాంటివాడు ఇలాంటి సలహా ఇవ్వడం హాస్యాస్పదంగా కనుపించవచ్చు.

కానీ...

నేను మోసగించి...మోసగించి...నేర్చుకున్న పరమ సత్యమిది...సరియైనది.

పుట్టుకతో మాది చిత్తూరు.

నేనూ నా స్నేహితుడూ కొద్దిగానే చదువుకున్నాం...ఆ రోజుల్లో బొత్తిగా పొట్ట గడవడమే కష్టమయేది. బీదతనమేమిటో పాపమంటారు అందుకే కాబోలు కూటికోసం కోటి విద్యలు.

ఆ కూటికోసమే మేమీ వృత్తి చేపట్టాం.

నేను స్వామినయ్యాను నా స్నేహితుడు శిష్యుడయ్యాడు. మేము వెళ్ళినచోటల్లా మాకు ఆదరణ లభించేది.

ఒక్కో ఊళ్ళో సుమారు నెల్లాళ్ళుంటూ మూడేళ్ళు గడిపాం. నాకీ క్షణంలో జ్ఞానోదయం కలుగకపోతే నా జీవితం ఇంకా ఈ పాపపు ఊబిలో కూరుకుపోయేదే.

జ్ఞానోదయం కలిగింది.

కలిగిందనడంలో సందేహం లేదు.

తన్ను తాను తెలుసుకొనడమే జ్ఞానము.

ప్రతి ఒక్కరు భగవంతుడిలో లీనం అయిపోవాలి—

కనీసం అందుకు ప్రయత్నం చేయాలి.

పిల్లలు దేవుడితో సమానమంటారు.

ఆ బాలదైవమే నాలో జ్ఞానదీపం వెలిగించాడు.

ఆ తల్లి 'తప్పమ్మా కళ్ళుపోతా యన్న' మాటలే నా కళ్ళు తెరిపించాయి.

మనిషి నిప్పురుగప్పిన నిప్పులాంటివాడు.

ప్రేమ, దయ, జాలి, ఓర్పు, మంచితనం ప్రతిమనసులోనూ ఉంటాయి.



కే. వి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి
"మేల్ మాయిల్ మందు"
వెల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు గజ్జి
మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు దినుగు
పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. వి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన 'దేవి పిల్సు' వాడండి

దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన క్రమముగాకాక పోయిన,బాధతో కూడిన,లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు అమోఘ గుణమిచ్చును
MFRS: SEENU & CO.. MADRAS-21
స్టాకిస్టులు: పిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రామగోపాల్ వీధి, విజయవాడ-1.
Advt. Permitted under G.O. MS. No. 1121

కంటి రక్షణకు,
అందమునకు
తప్పకుండా
దర్‌బార్ కాజల్
(రిజిష్టర్డు)
వాడండి.


దర్బార్ చాంద్ (కుంకుం) & కాజల్ తయారుచేయువారు:
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

**కాలం గడిచిన కొద్దీ...**

కోపం, భయం, ధనం, స్వార్థం ఇ వాటిని నిప్పును బూడిద కప్పేసినట్లుగా మూసివేస్తాయి.

ఆ నిప్పును ఎర్రగా స్వచ్ఛంగా మళ్లీ మార్చేశక్తి మనలోనే దాగి ఉంది.

ఆశక్తిని కూడా కప్పివేసేదే 'ఆశ'

ఆ...ఆశే నన్ను పాపపు రొంపిలోకి లాగింది.

తను కన్నబిడ్డలు కష్టాలేమీలేకుండా ఎప్పుడు సుఖంగా... సంతోషంగా ఉండా లంటే భగవంతుడికి నేనిచ్చే సలహా ఒక్కటే—

'ఆశ' అనేది లేకుండా చేయడం.

పిల్లలుగా పుట్టినప్పుడు మనమంతా భగవంతుని స్వరూపాలే...

# జ్ఞానోదయం

కాలం గడిచిన కొద్దీ భగవంతుడికి దూరం అవుతూ వస్తాము

ఆశలు, అర్థ, కామ, మద మోహాలు మన్నలా దూరంచేస్తాయి

ఈ లోకంలో నాకు తెలిసినవి రెండే రెండు భగవత్ స్వరూపాలు.

పిల్లవాడు—పిచ్చివాడు.

ఏ విధమయిన కుళ్లు, చెడు, మోసం; దగా, స్వార్థం, భయం వాళ్ల మన సులో లేవు. ఉండవు.

పాపం పిచ్చివాడంటారు కాని అతడే... భగవంతునికి అతి దగ్గరలో ఉన్నవాడు.

గుడ్డివాళ్లనీ, చెవుడివాళ్లనీ, మూగ వాళ్లనీ దురదృష్టవంతు లంటారు.

చెడుని చూడ్డం; వినడం; మాట్లా డం చేయలేని అదృష్ట వంతులు వాళ్లు

కాలాన్ని తిట్టడానికి వీల్లేదు. ఏకాలం అయితే భగవంతుడికి దూరం చేసిందో ... ఆ కాలమే మళ్లీ పాపుల్ని అందర్నీ ఒక ఒడ్డుకి చేరుస్తుంది.

మనిషి చిన్నప్పుడు భగవంతుడికి అతి దగ్గరగా ఉంటాడు క్రమక్రమంగా కాలం గడిచినకొద్దీ దూరమవుతూ యవ్వనంలో అత్యధిక దూరానికి పోతాడు. అపుడు భగవంతుడున్నాడనే విషయం కూడా నమ్మడు. క్రమంగా ముసలి వాడయిన కొద్దీ భక్తిని నేర్చుకుంటూ మరణంతో భగవంతుణ్ణి చేరుకుంటాడు.

అందుకే కాబోలు చిన్నప్పుడు మా మాష్టారు అనేవారు

'కాలానికీ ... భగవంతుడు, మానవుల మధ్య దూరానికీ గ్రాఫ్ గీస్తే వచ్చేది 'పెరాబోలా' అని. అప్పట్లో అది నాకంతగా అర్థమయ్యేది కాదు.

లోకం గురించి నాకు తెలిసిన నాలుగు మాటలు నలుగురికీ జ్ఞానోదయం కలి గిస్తాయని ఆశిస్తున్నాను.

నేను ప్రస్తుతం అంతిమ దశలో భగ వంతుడికి అతి దగ్గరలో ఉన్నాను.

కొన్ని నిముషాల్లో భగవంతుణ్ణి కలుసుకోబోతున్నాను. పవిత్ర గోదావరి గర్భంలో సూర్యోదయంతో మీకందరకీ జ్ఞానోదయం కలగాలని ఆశిస్తున్నాను.

ఇట్లు

మీ కందరికీ ఎన్నోవిధాల ఋణపడి ఉన్న

స్వామి.

శిష్యుడి కళ్లవెంట కన్నీళ్లు ధారలై ప్రవహించాయి.

'స్వామీ జ్ఞానోదయం నాలో కలిగింది స్వామీ ... నేనూ వస్తున్నా మీతో కలవడానికి ఇద్దరమూ ఆ భగవంతుని చేరుకుందాం.'

టొటటొటా కన్నీళ్లు రాలుస్తూ ఉత్తరం కింద పడేసి పోస్టైన జనాన్ని తోసుకుంటూ గోదారివైపు పరుగెత్తాడు శిష్యుడైన చినస్వామి.

పవిత్ర గోదావరి భగవత్ స్వరూ పంలో తన ఇద్దరు బిడ్డల్నీ సమాన సంతోషంతో కౌగిట్లోకి తీసుకుంది.

డాక్టర్ కబుర్లు

## ఒకే కన్ను ఉండేవారికి 'లోతు' తెలుస్తుందా?

రెండు కళ్లు ఉంటే చూడ బడే వస్తువు కళ్లకి ఎంత దూరం ఉందో మెదడు లెక్కవేస్తుం దంటారు.

ఒకే కన్ను ఉన్న వారి సంగతి? ఒకే కన్నుతో రెండుకళ్లతో తెలుసుకున్నంత తెలుసుకో లేము నిజమే కాని, కొంత దాకా లోతు (లేక దూరం) తెలుసుకోవటం అలవాటు చేసు కోవచ్చు.

f. ఒక పరిశోధన లేక ప్రయోగం ఫలితం – ఒక అయిదునెలల బిడ్డ కన్ను తీసివెయ్య బడింది. ఆ బిడ్డకి 10 నెలలు రాగానే ఒక గాజు నేలమీద పాకేట్లు చేశారు. ఈ నేలకి సగం ఒక డిజయిన్ వేశారు. అవతల సగం గాజుకింద ఖాళీస్థలం వదిలి ఆ ఖాళీస్థలం నేలమీద (అంటే గాజు కింద 'అగాధం'అడుగుమీద) అదే డిజ యిన్ వేశారు. బిడ్డ గాజుమీద డిజ యిన్ అయిపోయిన మేరని దాటి పాకటానికి అంగీకరించ లేదుట!

అవతల లోతుగా ఉందని తెలుసుకుందన్న మాట. (గాజు



అడ్డు ఉందని గ్రహించటానికి వయస్సు చాలదు.)

ఒక కన్ను మూసుకుని 2, 3 అడుగుల అవతల వస్తువులని ముట్టుకోవటానికి ప్రయత్నిం చండి...

హెచ్. ఎల్. హార్ట్సన్‌సోన్
(కాపీరయిటు)